న్యాయవాదుల 5వ రాష్ట్ర సదస్సుకు తరలిరండి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 356 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 19 డిసెంబర్ 2025

## మహాత్ముడిని అవమానించారు


- రాష్ట్రాలపై భారం మోపేలా బిల్లు: ప్రియాంకగాంధీ




### పంచాయితీ ఫలితాలు మా పాలనకు

# గీటురాయి

- రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి
- బిఆర్ఎస్, బిజెపి కూటమికి 3-శాతం కూడా సీట్లు దక్కలేదు
- ఇప్పటికైనా బిఆర్ఎస్ బుద్ధిగా మసలుకోవాలి



**హైదరాబాద్, 18 (పిసిడబ్ల్యు న్యూస్):** మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృత మవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఫలితాలని ఆయన అభివర్ణించారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని ఆయన గుర్తు చేశారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరికీ ధన్య వాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిచ దామోదర్ రాజనర్సింహలతో కలిసి సీఎం మాట్లాడారు. మూడు విడతల్లో మిగతా2లో...

## ప్రధాని మోడీకి మరో గౌరవం

ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారం ప్రదానం




## స్థానిక ఎన్నికల్లో బలపడ్డాం

- బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



**యాదాద్రిభువనగిరి,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన బీజేపీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొన్నారు. దీనిలోభాగంగా ఆయన మాట్లాడుతూ.. ' మిగతా2లో...



## శాంతిభద్రతల్లో రాజీ పడొద్దు

- కలెక్టర్ల సమావేశంలో డిప్యూటి సిఎం

**అమరావతి,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** శాంతి భద్రతల విషయంలో కలెక్టర్లు, ఎస్పీలు కఠినంగా ఉండాలని డిప్యూటీ సీఎం అన్నారు. శాంతి భద్రతలపై సమీక్షలో వివిధ అంశాలపై కలెక్టర్లు, ఎస్పీలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు. ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించే నేరాలను అస్సలు ఉపేక్షించొద్దని చెప్పారు.

మిగతా2లో...

### వీబీ జీ రామ్ జీ' బిల్లుకు

# లోక్‌సభ ఆమోదం

- లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం
- వెల్‌లోకి దూసుకెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన
- మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు
- గాంధీ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్నమన్న శివరాజ్‌సింగ్



**న్యూఢిల్లీ,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాం డ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. ఓం బిర్లా బిల్లుపై సుధీర్ఘంగా చర్చించారని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ఎంజీనరేగాను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' మిగతా2లో...

## చంద్రబాబుకు మరో అరుదైన గౌరవం

- బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు
- పురస్కారాన్ని ప్రకటించిన ఎకనమిక్ టైమ్స్
- అభినందించిన డిప్యూటి సిఎం పవన్ తదితరులు




### జిల్లా పరిషత్ ఎన్నికలకు

# సిద్ధం కండి

- భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలి
- సర్పంచ్ ఎన్నిక లఫలితాలతో వెయ్యి ఏనుగుల బలం
- ఇదే స్ఫూర్తితో ముందుకు సాగితే మనదే విజయం
- యాదాద్రి జిల్లాలో గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్




### ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై

# త్వరలో నిర్ణయం

- అందరితో చర్చించి ఓ నిర్ణయానికి వస్తాం
- ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణం లో, ప్రజాస్వామిక బద్ధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినందుకు ఎన్నికల యంత్రాంగానికి, అధికారులకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించడంపై

మిగతా2లో...

### తెలంగాణ సర్కార్‌కు

# భారీ ఊరట

- 102 ఎకరాల భూమి అటవీశాఖదే అని తేల్చిన సుప్రీం
- స్వాధీనం చేసుకుని నోటిపై చేయాలని సిఎస్‌కు ఆదేశం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. రూ.15 వేల కోట్ల విలువైన భూములపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. వనస్థలిపురం దగ్గర ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ రాష్ట్ర పరిధిలోని అటవీ శాఖదేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. దాదాపు 20 ఏళ్లుగా ఈ భూమిపై వివాదం కొనసాగుతోంది. హైదరాబాద్ వనస్థలిపురం సమీపంలోని సాహెబ్‌నగర్ వద్ద ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ అటవీశాఖదేనని తేల్చింది. ఈ భూమిపై యాజమాన్య హక్కులు కోరుతూ నిజాం, సాలార్ జంగ్, మీరాలం వారసులమంటూ పలువురు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో పిటిషన్లు వేసిన 260 మందికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిల ధర్మాసనం.. ఇది పూర్తిగా అటవీ భూమి అని రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. నోటిఫికేషన్ ప్రతిని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం ఆదేశించింది.సుదీర్ఘ విచారణ తర్వాత ద్విసభ్య ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. అది పూర్తిగా అటవీ భూమి అని.. దానిపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు ఉన్నాయని తేల్చి చెప్పింది. భూమిపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కులు కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. మిగతా2లో...

# చంద్రబాబుకు మరో అరుదైన గౌరవం

**అమరావతి,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** ఏపీ సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు లభించింది. ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనమిక్ టైమ్స్' ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో వెల్లడించారు. 'చంద్రబాబుకు ఈ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రంతో పాటు మా కుటుంబానికి ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకం. సంస్కరణలను చంద్రబాబు ధైర్యంగా ముందుకు తీసుకెళ్లారని జ్యూరీ ప్రశంసిం చింది. పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకి ఈ అవార్డు నిదర్శనం. రాష్ట్రాభి వృద్ధికి చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. పెట్టుబడుల ఆకర్షణ, సంస్కర ణాత్మక పాలనకు సీఎం స్ఫూర్తిగా నిలుస్తున్నదని లోకేశ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయ కమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తినిస్తుంది. రాష్ట్రాభివృద్ధి కోసం, నవతరం భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలనా విధానాలు, పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయి. ఆయనకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికీ గర్వ కారణంగా భావిస్తున్నాను. ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుందని పవన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ.. 'బిజినెస్ రీ ఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ముఖ్యమంత్రి చంద్రబాబును వరించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్ర మంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ముఖ్యమంత్రికి అవార్డు రావడం పట్ల మంత్రులు, అధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ అవార్డు తనకు లభించడంపట్ల సహచర మంత్రులు, అధికారులు, కలెక్టర్ల సమష్టి కృషి అని సీఎం చంద్రబాబు అన్నారు.

# వీబీ జీ రామ్ జీ' బిల్లుకు లోక్‌సభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

(వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎ త్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందో ళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహిం చగా.. బిల్లు కు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది.అంతకుముందు బిల్లు తీరుపట్ల మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు. మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారు. అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అంతకుముందు బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. బాపూ సిద్ధాంతాలను కాంగ్రెస్ సర్కారు చంపేసింది. కానీ, ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో గాంధీజీ కలలను మేం సాకారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనపై ఆయన విరుచుకుపడ్డారు. తొలుత ఉపాధి హామీ పథకానికిఎన్ఆర్‌జిఎ అనే పేరు ఉండేది. ఆ తర్వాత 2009లో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు చేర్చింది. అంతేకాదు.. వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కూలీలపై ఎక్కువ ఖర్చు చేసి.. మెటీరియల్ కొనుగోలుకు తక్కువ వెచ్చించారని చౌహాన్ మండిపడ్డారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలను ప్రస్తావిస్తూ.. గతంలోనే అనేక పథకాలకు కాంగ్రెస్ గాంధీ-నెహ్రూ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది.

తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు.అనంతరం సభను వాయిదా వేశారు.

# పంచాయితీ ఫలితాలు మా పాలనకు గీటురాయి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 12,702 పంచాయతీలకు గాను 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. 3,511 కాంగ్రెస్ , 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయని.. 87 నియోజక వర్గాల పరిధిలో కాంగ్రెస్ మెజారిటీ సాధించిందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం కనబరిచారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా పోటీ చేశాయని ఆరోపించారు. ఖఆర్ఎస్, బీజేపీ కూటమికి 33శాతం విజయాలు మాత్రమే దక్కాయన్నారు. బీఆర్ఎస్‌కు 3,511 సర్పంచ్ స్థానాలు, బీజేపీ 710 చోట్ల గెలిచాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 4,221 స్థానాలు మాత్రమే దక్కాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇటీవల ప్రజాపాలన రెండేళ్ల సంబురాలు నిర్వహించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్దంగా జరిగాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. దాదాపు 146 గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సీపీఐ, సీపీఎం, ఇతరులు గెల్చుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం అని సిఎం అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తాం. కానీ, ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. ఈ ఫలితాలను చూసి భారత రాష్ట్ర సమతి నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం.. మీరు కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. 2/3 మెజార్టీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. 1/3తో భారత రాష్ట్ర సమితి ఉంటే.. 2/3 మెజార్టీతో కాంగ్రెస్ ఉంటుంది. ఈ తీర్పు 2029లో కూడా పునరావృతం కాబోతోందని సీఎం అన్నారు.

# జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కండి

**యాదాద్రి భువనగరి,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే ప్లేటులో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతన్‌కల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కిపైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బీ-ఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని, అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేడని భరోసా ఇచ్చారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు.

# ప్రధాని మోడీకి మరో గౌరవం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ.. మరుసటి రోజే మరో అరుదైన ఘనతను దక్కించుకున్నారు. ఒమన్ దేశం కూడా తన అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం. ప్రధాని మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్.. మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు. 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్, విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం.భారత్ - ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మోదీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు. కాగా, ప్రధాని మోదీ ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి 29 అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల కువైట్ ప్రభుత్వం కూడా 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్-కబీర్'తో ఆయనను గౌరవించింది. బుధవారం ఇథియోపియా తన అత్యున్నత పురస్కారమైన 'నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో ప్రధాని మోదీని సత్కరించింది.

# మహాత్ముడిని అవమానించారు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** మహాత్మాగాంధీని అవమానించేందుకే కొత్తగా జి రామ్ జీ బిల్లును తీసుకుని వచ్చారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ ఆరోపించారు. సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. నరేగా పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రియాంక తీవ్ర విమర్శలు చేశారు.

# తెలంగాణ సర్కార్‌కు భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

తీర్పు వెలువడిన 8 వారాల్లో ఆ 102 ఎకరాలను రిజర్వ్ ఫారెస్ట్‌గా నోట్గి÷ చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ కాపీని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం సూచించింది. దీంతో 2 దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదం ఓ కొలిక్కి వచ్చింది.

# శాంతిభద్రతల్లో రాజీ పడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

15 శాతం వృద్ధిరేటు సాధించాలంటే శాంతిభద్రతలు చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. నేరాల్లో నిర్లిప్తంగా ఉండటం సరికాదని పవన్ కళ్యాణ్ సూచించారు.'15 శాతం వృద్ధి రేటు సాధించాలంటే శాంతిభద్రతలు చాలా ముఖ్యం. విశాఖలో కొందరు ఆకస్మికంగా వచ్చి దాడి చేస్తే పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినా ఏమీ పట్టించుకోలేదు. కొందరు రాజకీయ నేతలు దీని వెనుక ఉన్నారు, చర్యలు తీసుకోకపోవటం ఇబ్బందికరం. నేరాల్లో నిర్లిప్తంగా ఉండటం సరికాదు. అధికారంలో ఉండి కూడా ఏమీ చేయటం లేదనే విమర్శలు ఎదుర్కొంటున్నాం. కఠినంగా వ్యవహరించాలని ఎస్పీలు, కలెక్టర్లను ఆదేశిస్తున్నాం. ప్రజాప్రయోజనాలకు విఘాతం కలిగించేలా జరుగుతున్న నేరాల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దు' అని కలెక్టర్లు, ఎస్పీలతో డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.ఇక 22వ తేదీన జనసేన 'పదవి బాధ్యత' సమావేశం జరగనుంది. కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ తరఫున నామినేటెడ్ పదవులు పొందిన వారితో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నారు. వారికి పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశర చేస్తారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయిలో వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా స్థాయి పదవులు, ఏఎంసీ, పిఏసిఎస్, నీటి సంఘాలలో నామినేటెడ్ పదవులకు ఎంపికైన వారు ఈ సమావేశంలో పాల్గొంటారు.

# స్థానిక ఎన్నికల్లో బలపడ్డాం

(మొదటి పేజీ తరువాయి)

యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 సర్పంచులు 20 మంది ఉపసర్పంచ్లు 1000 వార్డులు గెలిచాం. రాష్ట్రంలో 900 సర్పంచులు 1200 ఉపసర్పంచ్లు 10,000 మంది వార్డులను గెలిచాం. గతంలో 162 సర్పంచ్ స్థానాలను ఉండేది. గ్రామీణ ప్రాంతాలలో కూడా బీజేపీ బలం పెరుగుతుంది. కాంగ్రెస్ అధికార బలంతో, అవినీతి, అరాచకంతో గెలిచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ పథకాల పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బీఆర్ఎస్ పని అయిపోయింది వారి అవినీతి గురించి వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో మినిస్టర్ పీఏలు తుపాకులు పెట్టి బెదిరిస్తున్నారు, రాజ్యాంగం మీద గౌరవం లేని వ్యక్తి రాహుల్ గాంధీ. బీఆర్ఎస్‌నే ఫిరాయింపుల మొదటి ప్రోత్సహించింది. ప్రభుత్వం ఒత్తిడితో స్పీకర్ రాజ్యాంగం వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. రాహుల్ గాంధీ సోనియాగాంధీ వారి వారి కేసులలో బెయిల్ పై ఉన్నారు. బీజేపీ వారిపై కేసు పెట్టలేదు దర్యాప్తు సంస్థలు కేసు పెట్టాయి. మా పార్టీ కార్యాలయంలపై దాడి చేస్తే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వస్తే కాంగ్రెస్ పార్టీదే పూర్తి బాధ్యత' అని రామచంద్రరావు పేర్కొన్నారు.

# ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై త్వరలో నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

శాసనసభ సమావేశాల్లో చర్చించి అన్ని పార్టీల అభిప్రాయం మేరకు ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయానికి వస్తామని చెప్పారు. రాష్ట్రంలో 12,728 పంచాయతీలకు గాను 12,702 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగ్గా, ప్రజాస్వామిక బద్ధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం, ప్రజలు స్వేచ్ఛగా తీర్పును ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో అధికారులు స్వేచ్ఛగా పనిచేశారని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దామోదర రాజనర్సింహరు, ధనసరి అనసూయ సీతక్కలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు.ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలతో ప్రజల ముందుకు వెళ్లగా, తమకు 7,527 గ్రామ పంచాయతీల్లో (66 శాతం) ప్రజలు అందించిన ఆశీర్వాదం.. ప్రభుత్వంపై మరింత బాధ్యత పెంచిందని చెప్పారు. ప్రజల ఆశీర్వాదంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండిండినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి బోనస్ చెల్లింపు, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ. 500 లకే సిలిండర్, 27 వేల కోట్ల రూపాయల మేరకు సున్నా వడ్డీకే మహిళా సమాఖ్యలకు రుణాలు, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 61 వేల ఉద్యోగాల భర్తీ, సుదీర్ఘకాలం అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు పరిష్కారం, వందేళ్లుగా జరగని బీసీ కులగణన చేపట్టడం, పేదలకు మంచి విద్యను అందించాలన్న ప్రయత్నాలు... ఇలా అనేక అంశాల్లో ప్రభుత్వం ఒక క్రమపద్ధతిలో అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి వివరించారు.

# న్యాయవాదుల 5వ రాష్ట్ర సదస్సుకు తరలిరండి





## పరకాల, భూపాలపల్లి, ములుగులో గోడ ప్రతుల ఆవిష్కరణ

### భూపాలపల్లి, ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షుల పిలుపు

**పరకాల,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** సామాజికన్యాయం, న్యాయవాద హక్కులు, రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ ఎల్ పి ఎ) 5వ రాష్ట్ర మహాసభలకు న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై సదస్సును జయప్రదం చేయాలని భూపాలపల్లి, ములుగు జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసాచారి, వేణుగోపాలచారి లు పిలుపునిచ్చారు. ఈ నెల 20 న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు ఐ ఎల్ పి ఎ 5వ రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను గురువారం భూపాలపల్లి ములుగు జిల్లా కోర్టుల ఆవరణలో విడుదల చేసి వారు మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాలకు రక్షణ చట్టాలున్నాయని ప్రజల హక్కుల కోసం నిరంతరం వాదించే న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడం వల్లనే న్యాయవాదులపై, జడ్జీలపై దాడులు జరుగుతున్నాయని, హత్యలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ 80 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో ఇంకా అసమానతల సమాజం కొనసాగడం శోచనీయమని వారు అన్నారు. సమాజంలో అత్యున్నత విద్యతో పాటు రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన ఉన్నత విద్యావంతులైన న్యాయవాదులు చైతన్యం చెందడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మహిళా సమానత్వం, ఆయా వర్గాలకు సమ న్యాయం జరగాలని న్యాయవాదులతో పాటు ప్రజలను చైతన్యం చేస్తున్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో పని చేస్తున్న ఐ ఎల్ పి ఎ మెజార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని, సామాజిక న్యాయం కోసం కోర్టుల్లో వాదించే న్యాయ శాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకపోవడం వల్ల న్యాయశాఖలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి అణగారిన వర్గాలకు అవకాశం లేకుండా పోయిందని అన్నారు. న్యాయవాదుల వృత్తిపరమైన అభివృద్ధితో పాటు సామాజిక చైతన్యం కల్పించడం ద్వారనే బహుజన సమాజాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఐ ఎల్ పి ఎ చేస్తున్న పోరాటంలో న్యాయవాదులు కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20 న కొత్తగూడెంలో జరుగు రాష్ట్ర సదస్సులో రాజ్యాంగ విలువలు - ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజల హక్కులు, ఇ డబ్ల్యు ఎస్ కు లేని నిబంధన ఓబీసీ లకు ఎందుకు, మహిళా కోటాలో బహుజన కోటా, న్యాయవాద రక్షణ చట్టం అనే నాలుగు అంశాలపై జరుగు సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ హై కోర్టు జడ్జి, మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, విశిష్ట అతిథులుగా కొత్తగూడెం జిల్లా జడ్జి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత, గౌరవ అతిథులుగా రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి టి చిరంజీవులు, కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షులు సుజాత కె చౌదంటే, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత,కర్ణాటక సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్, సుభాస్ చంద్ర బోస్, డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు లు హాజరవుతారని తెలిపారు. ఇట్టి సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు పంచగిరి బిక్షపతి, మెరుగు రవీందర్ భూపాలపల్లి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బల్ల మహేందర్, లైబ్రరీ సెక్రటరీ అక్షయ, స్పోర్ట్స్ సెక్రటరీ ఇందారపు శివకుమార్, పరకాల సీనియర్ న్యాయవాది పొన్నం రాజిరెడ్డి, పి.వెంకటరమణ, లక్కం శంకర్, దొగ్గెల రమేష్, తడక సురేష్, రమేష్, పవన్ కుమార్, భూపాలపల్లి న్యాయవాదులు పుప్పాల శ్రీనివాస్, కూనూరు సురేష్, ఎదులాపురం శ్రీనివాస్, రఫీక్, చిరంజీవి, మధురాక్షి, తిరుమల, లావణ్య, వసంత, కవిత, సైండ్ల నాగరాజు, షేక్ మొయినుద్దీన్, ఆనందరావు, మడిపల్లి రజనీకాంత్, నీలం ప్రశాంత్, లతీఫ్, అనిల్, శ్రీనివాస్, రాజేందర్, కూనూరు రంజిత్ గౌడ్, ములుగు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతి, ఉపాధ్యక్షులు మేకల మహేందర్, ట్రెజరర్ బానోతు స్వామిదాస్, సంయుక్త కార్యదర్శి ఓరుగంటి రాజేందర్, స్పోర్ట్స్ సెక్రటరీ రాచర్ల రాజుకుమార్, ములుగు న్యాయవాదులు వెంకటేశ్వరరావు, బి చంద్రయ్య, బల్ల ప్రతాప్, రంగోజు సూర్యం, లావణ్య, మన్సూర్ అలీ, అర్చన, గౌడి శ్రావ్య, కవిత నాతి, రాజ్ కుమార్, అరుణ్ కుమార్, చిరంజీవి, విజయ్, కల్తీ కుమార స్వామి, ప్రణయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా పట్ల వివక్ష సరికాదు

- సమస్యలపై తక్షణ నిర్ణయాలు తీసుకోవాలి
- పెండింగ్‌లో ఉన్న ఇండిపెండెంట్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల అంశంలో తగు చర్యలుండాలి
- డి.పి.ఆర్.ఓ ఎమ్.ఏ గౌస్ పాషా కు టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టీ.ఎస్ చక్రవర్తి వినతి



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మీడియాను నిర్లక్ష్యం చేయరాదని, అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు సకాలంలో మంజూరు చేయాలని, గతంలో అక్రిడిటేషన్ పొందినవారికి రెన్యూవల్ ప్రక్రియను సులభతరం చేయాలని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్- హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి.ఎస్. చక్రవర్తి కోరారు. ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, టి.డబ్ల్యూ.జె.ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎమ్.ఏ.గౌస్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టి.ఎస్.చక్రవర్తి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న జర్నలిస్టులు ప్రభుత్వం - ప్రజల మధ్య కీలక వారధిగా పని చేస్తున్నారని తెలిపారు. అయితే అక్రిడిటేషన్, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ప్రకటనల విషయంలో జర్నలిస్టులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రకటనల జారీలో చిన్న, మధ్య, పెద్ద పత్రికల మధ్య ఎలాంటి భేదభావం చూపకూడదని స్పష్టంచేశారు.అలాగే చిన్న, మధ్యస్థాయి పత్రికలకు, ప్రభుత్వ ప్రకటనల పంపిణీలో న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రకటన బిల్లులను వెంటనే చెల్లించాలని, డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో అమలుచేసి ఆరోగ్య భద్రత కల్పించాలని, విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, భరోసా చర్యలు అమలయ్యేలా ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. గతంలో దరఖాస్తు చేసుకుని, పెండింగ్‌లో ఉన్న ఇండిపెండెంట్ జర్నలిస్టుల సైట్‌ను రీ%-%ఓపెన్ చేసి, సీనియారిటీ నష్టపోతున్న, అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కమిటీతో సంబంధం లేకుండా ఇండిపెండెంట్ జర్నలిస్టు కార్డులు మంజూరు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఇకనైనా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోకపోతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలకు సిద్ధం కావాల్సి వస్తుందని టిడబ్ల్యూజెఎఫ్ హెచ్చరించింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి ఎమ్.ఏ గౌస్ పాషా సానుకూలంగా స్పందిస్తూ, జర్నలిస్టుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ ఖమ్మం జిల్లా సెక్రటరీ నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వరరావు, టీ.బీ.జే.ఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా,కార్యవర్గ సభ్యులు అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందరబోయిన నాగకృష్ణ, మామిడాల కిరణ్, పొదిలపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్‌లో అరుదైన జీర్ణాశయ శస్త్ర చికిత్స



**హన్మకొండ,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హైయాటస్ హెర్నియా ఉన్న పేషంట్ లో జీర్ణాశయకు ఛాతీ లోపల రంధ్రం ఏర్పడడం (ఇంట్రాథోరాసిక్ గ్యాస్ట్రిక్ పర్ఫొషన్) అత్యంత అరుదైన సంక్లిష్టత పరిస్థితి. ఇటువంటి అరుదైన కేసును మెడికవర్ హాస్పిటల్, వరంగల్‌లో వైద్యులు విజయవంతంగా చికిత్స చేశారు. 80 సంవత్సరాల వయస్సు గల వృద్ధురాలు రక్తపు వాంతులు మరియు ఛాతీ దిగువ భాగంలో తీవ్రమైన నొప్పితో ఆసుపత్రికి రాగా సమగ్ర వైద్య పరీక్షల అనంతరం, హైయాటస్ హెర్నియా కారణంగా జీరా?శయం దయాఫ్రగం పైకి (ఛాతీ లోపలికి) వెళ్లి, జీర్ణాశయంలొ రెండు చోట్ల సుమారు 7 సెం.మీ. పరిమాణంలో పెద్ద రంధ్రాలు ఏర్పడినట్లు గుర్తించారు. ఆసుపత్రికి వచ్చిన సమయంలో రోగి హీమోగ్లోబిన్ స్థాయి కేవలం 6.2 గ్రాములుగా నమోదైంది. వెంటనే రక్తమార్పిడి ప్రారంభించి, అవసరమైన ప్రీ ఆపరేటివ్ పరీక్షలు పూర్తి చేసి అనంతరం అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించారు. డా. సునీల్ ఎన్., కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ ఆధ్వర్యం లో హైయాటస్ హెర్నియా రిడక్షన్ మరియు రిపేర్, జీర్ణాశయలో ఉన్న పరొారేషన్ రంధ్రాల మూసివేత, అలాగే ఫీడింగ్ జీజునోస్టమీ శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేశారు. రోగి వృద్ధ వయస్సు మరియు ఊబకాయం ఉన్న నేపథ్యంలో, శస్త్రచికిత్స అనంతరం ఇంటెన్సివ్ కేర్‌లో ప్రత్యేక పర్యవేక్షణ అందించారు. నాలుగు రోజుల్లోనే నోటి ద్వారా ఆహారం తీసుకోవడం ప్రారంభించగా, ఒక వారం లోపల స్థిరమైన ఆరోగ్య స్థితిలో డిశ్చార్జ్ చేశారు. హైయాటస్ హెర్నియా సాధారణంగా కనిపించే సమస్య అయినప్పటికీ, ఇలాంటి జీరా?శయంకు రంధ్రం ఎర్పడడం వంటి సంక్లిష్టతలు చాలా అరుదు. హైయాటస్ హెర్నియా ఉన్నవారికి ఛాతీ దిగువ భాగంలో నొప్పి, అసౌకర్యం, వాంతులు, నల్లటి మలము రావడం లేదా రక్త వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు సూచించారు.

# వెన్నవల్లి సర్పంచ్‌గా ఖమ్మంపాటి లక్ష్మి

- 195 ఓట్లు మెజారిటీతో భారీ విజయం
- గ్రామ ప్రజల సంక్షేమే ముఖ్యం



**కల్లూరు, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండల పరిధి వెన్నవల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఖమ్మంపాటి లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వేల్పుల స్వాతి పై 195 ఓట్లు మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల క్షేమమే నాకు ముఖ్యమని అన్నారు. ఎటువంటి తారతమ్య బేధం లేకుండా, విభేదాలకు పాల్పడకుండా గ్రామ ప్రజల అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. నా విజయానికి కారణమైన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , మాజీ ఎంపీటీసీ ఉప్పు సుబ్బారావు, నా భర్త ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు సహకారంతో, గ్రామ ప్రజల ఆశీస్సులతో పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా విజయం సాధించానని అన్నారు. గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా పని చేస్తానని, రాజకీయాలు కేవలం ఎన్నికల వరకేనని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని, గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు




**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా పరిధిలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీలకు 566 సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యులకు సంబంధించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించారని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు రాకుండా కట్టుదిట్టంగా ఎన్నికలను నిర్వహించిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సర్పంచ్ ఉమాదేవిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలో గొల్లగూడెం బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీరకృష్ణ గెలుపు పట్ల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ఖమ్మం లో సండ్ర వెంకటవీరయ్య నివాసం లో వీరకృష్ణ దంపతులు మర్యాద పూర్వకంగా కలిసినారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ గ్రామ ప్రజల కోసం పనిచేసి పార్టీ బలోపేతం కోసం నిరంతరం పని చేయాలని కోరారు. గ్రామములో ఎంతో కష్టపడి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించిన నాయకులకు కార్యకర్తలకు పార్టీ అభిమానులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గొల్లగూడెం గ్రామ నాయకులు ఇస్నేపల్లి అశోక్, వీరయ్య ఉపసర్పంచ్ తోటపల్లి నాగలక్ష్మి, విలసాగరం వెంకట్రావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, గొల్లమందల సింహాద్రి, నండ్రు రామకోటి, సాధా మల్లయ్య, యూత్ నాయకులు ఇస్నేపల్లి నరసింహారావు, కోడూరు సత్యనారాయణ, ఇస్నేపల్లి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**హన్మకొండ,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రోడ్డు భద్రతా కార్యక్రమం లో భాగంగా రోడ్డు భద్రతా చర్యలపై పోస్టర్ ప్రదర్శన తో పాటు రోడ్డు భద్రతా ఎక్స్‌పోను విజయవంతం గా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రదర్శనలను వివరిస్తూ, రోడ్డు భద్రతపై అవగాహనతో పాటు బాధ్యతాయుతమైన ద ృక్పథాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమాన్ని ఆంగ్ల విభాగం, ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు, ఎన్ సి సి మరియు లిటరరీ క్లబ్ల సహకారంతో నిర్వహించడం జరిగింది. ఇది సమన్వయం, సామాజిక బాధ్యత పట్ల కళాశాల నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి మా కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థుల స ృజనాత్మకత ను, నిబద్ధతను, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు చేసిన ప్రయత్నాలను హ ృదయ పూర్వకంగా అభినందించారు.



## నిర్మల మోహన్ రెడ్డిని సత్కరించిన పసుమర్తి



**కల్లూరు, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :**తెలంగాణ రాష్ట్రం మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలలో మండల పరిధిలో పేరువంచ గ్రామ సర్పంచ్ గా కీసర నిర్మల మోహన్ రెడ్డి విజయ దుందభి మోగించడంతో వారిని అభినందిస్తూ గురువారం ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు శాలువాతో ఘనంగా సత్కరించినారు. వారికి వారి విజయానికి కృషిచేసిన అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళ్యాణపు వెంకటేశ్వరావు, జయరాజు, అయూబ్, జోనబోయిన గోపాలరావు, రామారావు ,మండల కాంగ్రెస్ నాయకులు, పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నాగేశ్వరరావుకు ఘన సన్మానం

**- తల్లాడ గౌడ సంఘం నాయకులు**



**తల్లాడ, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ను గురువారం ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గెలుపొందడంతో గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు మాట్లాడుతూ నామీద అభిమానంతో నా అభివృద్ధికి కృషి చేసినందుకు ఈ విధంగా సత్కరించినందుకు మిమ్ములను ఎప్పుడూ మర్చిపోలేనని అనుభూతిని కలిగించారని ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో మొక్క బసవయ్య, బొడ్డు రామ లక్ష్మణ్, గుండ్ల వెంకటి, మొక్క కృష్ణార్జున్, బొడ్డు వేంకటేశ్వర రావు, మల్లయ్య, మొక్క తిరుపతి రావు, సైదులు, మొక్క శ్రీను, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పేదరికం అడ్డు కాదు

**- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



**హన్మకొండ,డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రతిభకు పేదరికం అడ్డు కాదు అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హన్మకొండకు చెందిన ఆటో డ్రైవర్ మేకల రమేష్ కుమార్తె హర్షిణి వైద్య విద్యలో పీజీ రేడియాలజీ విభాగంలో సీటు సాధించగా గురువారం బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో హర్షినిని వినయ్ భాస్కర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో వైద్య విద్యకు పెద్దపీట వేసింది కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. ప్రతిభ ఉంటే పేదరికం అడ్డు కాదని మేకల హర్షిణి నిరూపించింది అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, కుసుమ లక్ష్మీ నారాయణ, త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం బాధ్యులు రవీందర్ రెడ్డి, ఈసంపెల్లి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత... ముట్టడికి యత్నించిన కాంగ్రెస్...

● కాంగ్రెస్,బిజెపి శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం.. హెూరా హెూరీగా నినాదాలు.... ● జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ముట్టడికి బయలుదేరిన బిజెపి శ్రేణులు...అడ్డుకున్న పోలీసులు.. నేతల అరెస్ట్. ● కాంగ్రెస్ తీరు పై బిజెపి నేతలు యాదగిరి సునీల్ రావు, బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, వాసాల రమేష్ మండిపాటు...







**కరీంనగర్,డిసెంబర్18(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద గురువారం రోజున ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణులు పార్లమెంట్ కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బిజెపి, కాంగ్రెస్ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది . ఇరు పార్టీలు హెూరా హెూరీగా నినాదాలు చేశారు. అనంతరం కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయ ముట్టడికి బిజెపి శ్రేణులు బయలుదేరడం తో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి కాంగ్రెస్, బిజెపి నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాజీ మేయర్, యాదగిరి సునీల్ రావు, పార్లమెంటు కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ లు కాంగ్రెస్ వ్యవహరించిన తీరుపై మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకోపోయిందనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తించాలన్నారు. బిజెపి ప్రతీకార రాజకీయాలు చేస్తుందని కాంగ్రెస్ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసు 2008 ప్రారంభమైందని , ఆ సమయంలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం లేదనే విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు బిజెపిపై చేస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్నవేనన్నారు. కాంగ్రెస్ ఈ కేసును రాజకీయ రంగు పులిమీ లబ్ది పొందాలనుకోవడం. మూర?త్వం అన్నారు. డూప్లికేట్ గాంధీ వారసులకు మద్దతిచ్చే నాయకులకు సిగ్గుండాలన్నారు. బిజెపితో ఇలాంటి రాజకీయ ఆటలాడితే తగిన గుణపాఠం చెబుతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

పొంగులేటిని కలసిన సర్పంచ్ దేవవరపు నాగమణి

## నాగమణిని శాలువాలతో సత్కరించిన మంత్రి పొంగులేటి, డాక్టర్ మట్టా దయానంద్

● మంత్రిని కలిసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కల్లూరు, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో పెద్ద కోరుకొండి గ్రామ పంచాయతీ ఎన్నికలలో మహిళ సర్పంచి ఘన విజయం సాధించిన దేవవరపు నాగమణి గురువారం మంత్రి నివాస గృహంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సర్పంచ్ నాగమణిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ నాగమణికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం వెనుక నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవవరపు సత్యనారాయణ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరులు దేవవరపు అభిలాష్, మండల వర్కింగ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మర్సకట్ల బాలరాజు, గూడూరు వెంకటరెడ్డి, మేదర మెట్ల రాము, ఇంకా గ్రామంలో మా విజయం కోసం కష్టపడి పనిచేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిలాష్ అనుచరులు, నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో చెక్కు చెదరని పాలెపు ముద్ర



**కల్లూరు, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్)** :మండల పరిధి చెన్నూరులో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు చెన్నూరు గ్రామంలో చెరగని ముద్ర వేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జినుగు శ్రీనివాసరావు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం తన అనుచరులతో కలిసి ప్రత్యేకంగా గ్రామంలో ఉన్నటువంటి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ముందుగా శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ప్రతి వాడలో ఉన్న దేవాలయాలలో సిపిఎం పార్టీ నాయకులు పాలెపు అనుచరులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో పాలెపు రామారావు మాట్లాడుతూ సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య కృషి ఫలితమే జినుగు శ్రీనివాసరావు విజయానికి నాంది అని అన్నారు. అందులో భాగంగా చెన్నూరు గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జినుగు శ్రీనివాసరావు విజయం కోసం కష్టపడి పనిచేసిన గ్రామంలో ప్రతి ఒక్క ఓటరు కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల రుణం తీర్చుకునే విధంగా నాకు ఈ అవకాశాన్ని మరలా ఇచ్చారని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ విజయం వెనుక గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి కృషి ఉన్నదని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదల వెంకటయ్య, మాదల రవి, చింతలపాటి చెన్నారావు, పాలెపు అనుచరులు పాలెపు యూత్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ నిరసన ర్యాలీ

● సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు అంజన్ కుమార్ అరెస్ట్








**కరీంనగర్,డిసెంబర్18(పీసీడబ్ల్యూ న్యూస్):** నేషనల్ హెరాల్డ్ కేసులో బీజేపీ రాజకీయ కక్షతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ వేధింపులను ఖండిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించింది.అంబేద్కర్ చౌరస్తా (కోర్టు) నుండి బయలుదేరిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తోపాటు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ను ఇతర నాయకులను అరెస్టు చేసి బైపాస్ లోని సిటిసి కి తరలించారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రిక కు సంబంధించి ఎటువంటి మనీ లాండరింగ్ జరుగకున్నా ఈడి విచారణ పేరుతో సోనియా గాంధీ ని రాహుల్ గాంధీ ని వేధింపులకు గురిచేయడం దారుణమని ఢిల్లీ కోర్టు స్పష్టమైన తీర్పు ద్వారా బీజేపీ కి చెంపదెబ్బ కొట్టినట్టయిందని అన్నారు.అరెస్టయిన నాయకులను స్వంత పూచికత్తుపై వదిలిపెట్టారు.

## ఉత్కంఠ పోరులో విజయం సాధించిన గీత నారపరెడ్డి







**కల్లూరు, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో చిన్న కోరుకొండి గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూదాటి గీతా నారపరెడ్డి ఉత్కంఠ పోరులో 8 ఓట్లతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీస్సులు, గ్రామప్రజల సహకారంతో విజయం సాధించానని అన్నారు. దశాబ్దాలుగా మా కుటుంబం చిన్నకోరుకోండి గ్రామ ప్రజలతో మమేకంగా ఉన్నామని, మా మామ భూదాటి నర్సిరెడ్డి, నా భర్త భూదాటి నారపరెడ్డి ఈ గ్రామానికి చేసిన సేవలు గ్రామ ప్రజలు గుర్తుంచుకొని నా విజయానికి కారకులయ్యారని అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వారి స్వగృహం నారాయణపురం గ్రామంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ నారపరెడ్డి దంపతులను శాలువతో సత్కరించి స్వీట్స్ తినిపించు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొంగర రామకృష్ణ, మురళి, నాయకులు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

● కార్యక్రమంకు హాజరైన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్

**తల్లాడ, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల ప్రభాకర్, ఉమా దంపతుల కుమార్తె జెస్సి, కుమారుడు జస్విత్ నూతన వస్త్రాలంకరణ వేడుక గురువారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారులను అక్షింతలు వేసి దీవించి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భవిష్యత్తులో ఉన్నతమైన స్థితిలో నిలవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నూతనంగా ఎన్నిక కాబడిన అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, సీనియర్ జర్నలిస్ట్ గొడ్ల బాబురావు, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఇస్నపల్లి పిచ్చయ్య, ఇస్నపల్లి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, ఇస్నపల్లి గురవయ్య, గొడ్ల ప్రసన్న కుమార్, ఇస్నపల్లి దిలీప్ కుమార్, గొడ్ల ప్రసాద్, గొడ్ల హర్ష, జర్నలిస్ట్ బానాసి శ్రీనివాసరావు, నగేష్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు












**- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**- డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలి**

**- ఖమ్మం నగరం 14వ డివిజన్ లో బీటి రోడ్డు, సిసి రోడ్లు, డ్రైన్ ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం నగర పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, గురువారం ఖమ్మం నగరం 14వ డివిజన్ గోపాలపురం నందు 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన బీటి, సిసి రోడ్లు, డ్రైన్ ల అభివృద్ధి పనులకు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి సంపూర్ణంగా సహకరిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం భూ కబ్జాదారులు, రౌడీలను నగరానికి దూరంగా పెట్టడం జరిగిందని అన్నారు. ప్రస్తుత పాలనలో అక్రమ కేసులు, భూ కబ్జాలు, మట్కా, గంజాయి ఎట్టి పరిస్థితుల్లో ఉండవని మంత్రి స్పష్టం చేశారు. గంజాయి వల్ల మన బిడ్డలు నాశనం అవుతారని, దౌర్భాగ్యులు సంపాదన కోసం చిన్న పిల్లలకు గంజాయి చాక్లెట్లు అలవాటు చేసే దుస్థితి వచ్చిందని, దీనిని నియంత్రించడానికి ప్రజలు సంపూర్ణంగా సహకారం అందించాలని మంత్రి కోరారు. ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం 50 కోట్ల నిధులు మంజూరు చేసిందని, జనవరి నెలలో మరో 50 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసేలా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఉపయోగకరమైన పనులు నగరంలో చేపడుతున్నామని, ఈ పనులను స్థానిక నాయకులు, అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నాణ్యతతో, త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. గోపాలపురంలో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు మూడు నెలల లోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు పూర్తి కాని పక్షంలో మరిన్ని నిధులు మంజూరు కావని, చేసే పనిలో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పది కాలాల పాటు చేసిన పని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగర జనాభా 5 లక్షలకు చేరిందని, రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా త్రాగునీటి సరఫరా, నూతన డ్రెయిన్ లు, రోడ్డు సౌకర్యం, పేదలకు ఇండ్లు వంటి అనేక కార్యక్రమాలను చేయాలని, దీనికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటపడి నాణ్యతతో ఎవరు పూర్తి చేయిస్తారో, ప్రజలలో వారికి ప్రాబల్యం పెరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో అటువంటి వారు విజయం సాధిస్తారని మంత్రి తెలిపారు. ప్రజల ఇబ్బందులను అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించే దిశగా నాయకత్వం పని చేయాలని, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేయాలని, రాజకీయంగా ఎటువంటి వివక్ష చూపాల్సిన అవసరం లేదని మంత్రి అధికారులకు సూచించారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. 14వ డివిజన్ నందు 2 కోట్ల 25 లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేశారని, కిలో మీటర్ మేర సిసి డ్రెయిన్, 2 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి భవనం, ఓపెన్ జిమ్ ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలను గోపాలపురం డివిజన్ నందు పూర్తి చేశామని, ఖమ్మం నగరానికి ఇటీవలె మంజూరైన 50 కోట్ల గ్రాంట్ లో 14వ డివిజన్ కు కోటి రూపాయలు కేటాయించామని, దీనికి సంబంధించి పనులు త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో ఫుట్ పాత్, పార్కుల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మన నగరానికి మణిహారంగా కేబుల్ బ్రిడ్జి, ఖమ్మం ఖిల్లాకు రొప్ వే, సింథటిక్ ట్రాక్ ప్రధాన రోడ్ల విస్తరణ వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేలా, పచ్చదనం పెరిగేలా పట్టిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హన్మకొండ, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :**అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించడం తో పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని సీపీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడం తో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత వరంగల్ పోలీస్ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డీసీపీ నుంచి మొదలుకొని హెూంగార్డ్ స్థాయి వరకు అందరూ ఎన్నికలు ప్రకటన తేది నాటి నుండి ప్రణాళిక ప్రకారం పనిచేయడంతో పాటు పోలింగ్ సమయం లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బందోబస్త్ నిర్వహించి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయడంలో కీలకంగా నిలిచిన పోలీస్ కమిషనర్ అధికారులు, పోలీస్ సిబ్బందిని అభినందనలు తెలియజేసారు.

## అమరవీరుల స్మరణార్థంగా చరిత్ర గ్రంథ ఆవిష్కరణ...



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మరణార్థంగా నగరంలోని ఖాన్‌పురా ప్రాంతంలో ఉన్న న్యూ కేంబ్రిడ్జ్ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం మధ్యాహ్నం చరిత్ర గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా డీసీసీ మైనార్టీ చైర్మన్ ముహమ్మద్ తాజుద్దీన్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య పోరాటంలో మత, కుల, ప్రాంత, భాష భేదాలు లేకుండా ప్రజలంతా ఐక్యంగా పోరాడారని అన్నారు. అనేక త్యాగాలు, బలిదానాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. బ్రిటిష్ ప్రభుత్వం 'విభజించు–పాలించు' విధానంతో దేశాన్ని విభజించేందుకు ప్రయత్నించినా, సమరయోధుల ఐక్యత భావం వల్లే స్వేఛ్ఛసాధ్యమైందన్నారు. ఆ ఐక్యతను మరింత బలపరచి దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నిర్వాహకులు యం. ఏ. జమీల్, ఖాజా మాజ్హరుద్దీన్, స్కూల్ ప్రిన్సిపల్ ఇరానే ఖాసీం, అడ్వకేట్ షేక్ బారి, వసీం అవేజ్, ఇమ్రాన్ ఘని, అజీముద్దీన్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో ప్రఖ్యాత చరిత్రకారుడు సయ్యద్ నసీర్ అహమ్మద్ రచించిన "అల్లురిక సీతారామరాజు కు అండగా నిలిచిన ఫజ్లుల్లాహ్ ఖాన్ – షేక్ మదీనా" అనే చరిత్ర గ్రంథాన్ని ముఖ్య అతిథి ముహమ్మద్ తాజుద్దీన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# ఖమ్మంలో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ

**- సర్దార్ పటేల్ స్టేడియంలో 27, 28లలో డే అండ్ నైట్ మ్యాచులు**

**- సర్దార్ పటేల్ స్టేడియం బాల్ బ్యాడ్మింటన్ ప్లేయర్స్ అసోసియేషన్ అండ్ టోర్నమెంట్ కన్వీనర్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయిలో డిసెంబర్ 27, 28 తేదీలలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలను విజయవంతం చేయాలని సర్దార్ పటేల్ స్టేడియం బాల్ బ్యాడ్మింటన్ ప్లేయర్స్ అసోసియేషన్, టోర్నమెంట్ కన్వీనర్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... బాల్ బాడ్మింటన్ లెజెండర్ ప్లేయర్ అండ్ కోచ్ పులి రామస్వామి మెమోరియల్ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు బిబిఎఫ్ఐ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం డిసెంబర్ 27, 28 (శని, ఆదివారం)లలో స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో డే అండ్ నైట్ మ్యాచ్ లను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు రోజులు పాటు జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు డ్రెస్ కోడ్ తప్పనిసరి అన్నారు. మ్యాచ్ లు లీగ్ అండ్ సూపర్ లీగ్ తరహాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. టీముల నమోదుకు డిసెంబర్ 20 చివరి తేదీ అన్నారు. ప్రతి మ్యాచ్ కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 30 వేలు, 2వ బహుమతి రూ. 25వేలు, 3వ బాహుమతి రూ. 20వేలు, 4వ బహుమతి రూ. 15వేలు, 5వ బహుమతి రూ. 10వేలతో పాటు మెమొంటోలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాల్ బ్యాడ్మింటన్ అభిమానులు, క్రీడాకారులు టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కో–కన్వీనర్ టి రామచంద్రరాజు, కో–ఆర్డినేటర్ విజయ్ కలాం, ఇంచార్జ్ డాక్టర్ పులి మధు, ట్రెజరర్ మణిభూషణ చారి, అడ్వైజర్లు శంకరమూర్తి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తిరుపతిరెడ్డి, ఆర్గనైజింగ్ మెంబర్స్ బద్రి శ్రీకాంత్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన టౌన్ అధ్యక్షులుగా రవీందర్ నియామకం



**చిట్యాల డిసెంబర్18 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కరా?కర్ ఆదేశానుసారం చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి అధ్యక్షతన చిట్యాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర రవీందర్ గారిని చిట్యాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగానియమించడం జరిగింది.జిల్లా అధ్యక్షులు బట్టు కరా?కర్. శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు క్యాంపు కార్యాలయంలో వారికి కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీ క ృష?. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మాజీ ఎంపీటీసీ కట్కూరి నరేందర్, మాజీ ఎంపీటీసీ తిరుపతి, కొక్కుల సదానందం, క్రైతం మార్కండేయ, కొక్కుల రమేష్, ఆరేపల్లి నరసింహ రాములు, కిషన్, బుర్ర రాజుకుమార్ , అల్లం రాజు, నరేష్, చిట్యాల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల్ ఇంచార్జ్ ఉయ్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# నిర్మాలమోహన్ రెడ్డికి పట్టంకట్టిన గ్రామస్తులు



**మోహన్ రెడ్డి దంపతులను ఆశీర్వదించిన పేరువంచ ప్రజలు**

**అభినందించిన మంత్రి పొంగులేటి, డాక్టర్ మట్టా**



**కల్లూరు, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :**విశ్రాంత ఉపాధ్యాయులు కీసర మోహన్ రెడ్డి దంపతులను గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించారు పేరువంచ గ్రామస్తులు. డిసెంబర్ 17న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పేరువంచ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి నలుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ గ్రామ ప్రజలు మాత్రం కేసర నిర్మల మోహన్ రెడ్డి వైపే మొగ్గు చూపారు. నామినేషన్ రోజు నుండే మోహన్ రెడ్డికి గ్రామ ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని, గెలుపు పక్కా అని ప్రచారం జరిగింది. చివరికి అదే నిజమై సంపూర్ణ మెజారిటీ ఇచ్చి మోహన్ రెడ్డి దంపతులను గెలిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ప్రజలకు సేవ చేశానని, మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రోత్బలంతో 2014లో రాజకీయాల్లోకి వచ్చామన్నారు. అనివార్య కారణాలవల్ల ఓటమి పొందినా కూడా ప్రజల మీద ఉన్న ప్రేమ మాకు తగ్గలేదని, అప్పటినుండి కూడా ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నామన్నారు. ఆ విశ్వాసం ఉంచుకొని పేరువంచ ప్రజలు ఈ ఎన్నికల్లో మాకు విజయం చేకూర్చారని, అందుకు గ్రామస్తులకు రుణపడి ఉంటామని అన్నారు. ఇప్పటినుండి మా బాధ్యత ఇంకా ఎక్కువైందని గ్రామాన్ని మా కుటుంబం గా చూసుకుంటామని, ప్రజల కష్ట నష్టాల్లో తోడుగా ఉంటామని అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసగృహం నారాయణపురంలో పొంగులేటిని, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానందిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి దంపతులను మంత్రి పొంగులేటి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరువంచ గ్రామస్తులు, యువత, అభిమానులు పాల్గొన్నారు

# రాహుల్, సోనియా గాంధీలపై బీజేపీది కక్ష సాధింపు చర్య







**● జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ఈడిని అడ్డుపెట్టుకొని సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోనియా రాహుల్ గాంధీలపై వేధింపులకు పాల్పడడానికి నిరసిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు, టిపిసిసి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... కేసుల పేరుతో కొన్ని సంవత్సరాల నుండి ఈడిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై వేధింపులకు పాల్పడి బీజేపీ రాక్షసానందం పొందిందని అన్నారు. డిల్లీ హైకోర్టు తీర్పు బీజేపీకి చెంప పెట్టు వంటిదని అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలను రాజకీయంగా దెబ్బతీయాలనే దురుద్దేశంతో బిజెపి అక్రమ కేసులు బనాయించడం, డిల్లీ హైకోర్టు సైతం దీన్ని రాజకీయ ప్రేరేపిత కేసులుగా పరిగణించి ఈడి చార్జిషీట్ ను తిరస్కరించిందని



అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం వారిది అని, అలాంటి నాయకులపై బీజేపీ కుట్రకు పాల్పడం హేయమైన చర్య అని అన్నారు. యావత్తు దేశ ప్రజలు బిజెపి అరాచకాలను గమనిస్తున్నారని త్వరలోనే వారికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాజ్యాంగబద్ద సంస్థలను బీజేపీ తన స్వంత ప్రయోజనాలకు వాడుకుంటూ పబ్బం గడుపుతుందని ఆరోపించారు. రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీజేపీ వల్ల దేశంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం శూన్యమని అన్నారు. తమ ఆప్తుల ఆస్తులు కాపాడాలనే తపనలో ప్రజా సంక్షేమం గాలికి వదిలేసిందని విమర్శించారు. అనంతరం పార్టీ శ్రేణులను 2టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి, స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య, రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, కాపా ఆదినారాయణ, శెట్టి రంగారావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, ఐ.ఎన్.టి.యు.సి నరాల నరేష్ నాయుడు, గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, జెర్రిపోతుల అంజనీ కుమార్, కిలారి అనిల్, ఏలూరి రవికుమార్, ఫజల్, విప్లవ కుమార్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, జివివిఎల్ నరసింహారావు, ఎదునూ సీతారాములు, ముళ్ళపూడి సీతారాములు, కోసూరి శ్రీనివాస్, బాలాజి నాయక్, లక్ష్మయ్య, లింగాల రవికుమార్, వేల్పుల మురళి, రత్నరాజు, రత్నాకర్, సంపటం నరసింహారావు, జాకీర్ హుస్సేన్, దామా స్వరూప, అన్నపూర్ణ, లక్ష్మీ, సుకన్య, పమ్మి అశోక్, వెన్నపూస సీతా రాములు, వసీం, మహమూద్, రాజీవ్ గాంధీ, అన్వేష్ గౌడ్, రాకేష్, దొడ్డా ప్రవీణ్, పత్తికొండ శ్రీనివాస్, పర్వత శ్రీనివాస్, కొంగర సంగయ్య, ఫరీద్ ఖాద్రి సందీప్, నాగేశ్వరరావు, యశ్వంత్, కె. నారాయణ, పుల్లారావు, మంగ, కుమారి నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందుతుడికి 10 ఏండ్ల జైలు శిక్ష

**- రూ. 50 వేలు జరిమానా**

**- ప్రాసిక్యూషన్‌కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గంజాయి కేసులో నిందుతుడికి 10 ఏండ్ల జైలు శిక్ష, 50 వేలు జరిమానా విధిస్తూ.. మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె. ఉమాదేవి గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2023 ఏడాది అక్టోబర్ 27న ఖమ్మం రూరల్ పోలీసులు ఆధ్వర్యంలో ఆటో నగర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటోలో నుండి దిగి అనుమానస్పదంగా వెళ్తున్న వ్యక్తిని అదుపులో తీసుకునే తన వద్ద ఉన్న బ్యాగు తనిఖీచేయగా 10 కిలోల గంజాయి దొరికింది. విచారించగా జల్సాలకు అలవాటు పడి, అక్రమార్జన కోసం గంజాయి సరఫరా చేస్తునట్లు విచారణ వెల్లడైంది. నిందితుడు ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్ ప్రాంతానికి చెందిన నరపొంగు కళ్యాణ్ (21)గా గుర్తించి ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎన్.డి.పి.ఎస్, 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కు సహకరించిన అప్పటి విచారణ అధికారులు ఇన్స్ పెక్టర్ రాజిరెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, జె. శరత్ కుమార్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ వెంకయ్య, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (ఎస్ఐ) హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రావు, హెూంగార్డ్ ఆఫీసర్ ఎండీ.ఆయూబ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.




**కల్లూరు మండలంలో నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు**

# గ్రామప్రజల సంక్షేమమే ద్యేయంగా పాటుపడాలి

**● ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ● చిలుకోయలపాడు నూతన సర్పంచ్ వూడుగుల వెంకన్నకు ఎమ్మెల్యే ఘన సన్మానం**

**● ఎమ్మెల్యేను సన్మానించిన నూతన సర్పంచ్ వూడుగుల వెంకన్న**

**సీరోలు, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** చిలుకోయలపాడు నూతన సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికైన వూడుగుల వెంకన్నను గ్రామ ప్రజల సంక్షేమమే ద్యేయంగా పాటుపడాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు. గురువారం డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిలుకోయలపాడు గ్రామ సర్పంచిగా ఎన్నికైన వూడుగుల వెంకన్నను ఎమ్మెల్యే రామచంద్రనాయక్ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ.. గ్రామ సర్పంచిగా ప్రజలు నిన్ను ఎన్నుకున్నందుకు పూర్తిస్థాయి గ్రామాభివృద్ధికి పాటుపడాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నీ గ్రామ ప్రజలకు వర్తింపచేయాలని అందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులను గుర్తించి గ్రామ ప్రజల సహకారంతో పని చేసుకోవాలని





సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ను సర్పంచ్ వెంకన్న శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ వూడుగుల వెంకన్న మాట్లాడుతూ.. చిలుకోయాలపాడు గ్రామ ప్రజలు నన్ను నమ్మి గ్రామ సర్పంచిగా గెలిపించారని వారి రుణం తీర్చుకోలేనిది అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, నాపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ ఉపసర్పంచ్ మేకల సమత, వార్డు మెంబర్ సభ్యులు పొన్నం వీరన్న, మేకల రజిత- బుచ్చి రాములు, పసలాది సుగుణ- ఉప్పలయ్య, రాయబారపు పరుశురాములు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బోయిన అంజయ్య, బోయిన లీల, కాంగ్రెస్ గ్రామ నాయకులు బోయిన రాందాస్, వేల్పుల శ్రీను, బుర్ర వెంకన్న, బానోతు బద్య, పొన్నం బిక్షపతి ,పొన్నం వీరన్న, బానోత్ రాజా, మేకల వెంకన్న, ఎర్రబోయిన వెంకటేష్, పసలాది ప్రసాద్, యువ జన నాయకులు బానోత్ రమేష్, వూడుగుల నాగరాజు, పూజల వీరన్న, వూడుగుల రమేష్, జాల రవి కుమార్ పాల్గొన్నారు.

## డాక్టర్ వైద్యనాథ్‌కు ఘనంగా సన్మానం

**వేంపల్లె డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వేంపల్లె లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు గా పని చేస్తున్న వేమవరం వైద్యనాథ్ ను శాలువతో ఘనంగా సత్కరించారు. వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న వేమవరం వైద్యనాథ్ ను ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక వర్కింగ్ ప్రెసిడెంట్ గా అ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రంగ సాయిరెడ్డి ఆదేశాలు మేరకు ప్రకటించడం జరిగింది. ఈమేరకు గురువారం బి ఎన్ ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు భీమవరం వైద్యనాథ్ ను శాలువాతో ఘనంగా సత్కారం చేసారు.వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ ప్రజల మన్ననలను డాక్టర్ వేమవరం వైద్యనాథ్ పొందడం జరిగిందన్నారు. ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం సంతోషదాయ కమని బి ఎన్ ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి లేకుండా చేసి ప్రజలకు చైతన్య వంతులను చేయాలని కోరారు. బి ఎన్ ఆర్ డ్రైవింగ్ కళాశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ ఎన్‌ఓసి వ్యవధి ఐదు సంవత్సరాలకు పెంచడం హర్షణీయం



**వేంపల్లె డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రైవేట్ విద్యాసంస్థలకు అగ్నిమాపక శాఖ ఇచ్చే నిరభ్యంతర పత్ర వ్యవధిని ఒక సంవత్సరం నుండి 5 సంవత్సరాలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎమ్మెస్ నెంబర్ 178 ను విడుదల చేయడం పట్ల కడప జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు బివిస్ రమణారెడ్డి నేడొక ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. యువ గళం పాదయాత్రలో విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ గారు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఇచ్చిన హామీ మేరకు ఈ జీవో విడుదల చేసినందుకు లోకేష్ గారికి, జీవో విడుదలకు చొరవ చూపిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# తల్లి దండ్రుల కల నెరవేరింది.







**అదృష్టం నన్ను వరించింది.**

**చదువు నేర్పిన గురువుల దీవెనలు ఫలించాయి.**

**పిసిడబ్ల్యూ న్యూస్ జర్నలిస్టు మనోహర స్వామితో ముఖాముఖి..**

**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి విద్యార్థి మనసులో ఏదో ఒక ఆలోచన ఉంటుంది. తన కన్న కలలు నిజం కావాలని కోరుకునే వారు ఎందరో!అందులో కొందరికి మాత్రమే అద ృష్టాన్ని వరిస్తుంది. ఎవరి తలరాత ఎలా రాసి ఉంటుందో తెలియదు అంటారు పెద్దలు. తాను ఒకటి తలిస్తే దైవం మరోలా ఉంటుంది. ఈ విద్యార్థి మాత్రం అనుకున్నదే సాధించుకున్నాడు. తల్లిదండ్రుల కల సహకారం అయిందని ఆనందం వ్యక్తం చేస్తున్నాడు ఎండి సాధిక్ పాష. తండ్రి పేరు భాష. ఆర్మీలో ఉద్యోగం సంపాదించుకున్న ఎండీ సాధిక్ పాషను పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర్ స్వామి సాధిక్ పాషాను పలకరించగా వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరిగేడు గ్రామానికి చెందిన షాదిక్ పాషా ఒకటి నుండి పదవ తరగతి వరకు పెరికేడు పాఠశాలలో విద్యను అభ్యసించానని అన్నాడు. పదవ తరగతి అనంతరం ఏం చేస్తావని ఉపాధ్యాయులు అడిగినప్పుడు ఆర్మీలో ఉద్యోగం అంటే నాకెంతో ఇష్టమని గురువులకు పేర్కొన్నట్లు తెలిపారు. నేను బీటెక్ చదువుతున్నా సమయంలో ఆర్మీలో రిక్రూట్ అవకాశాలు కలిగాయని దానికి దరఖాస్తు చేసుకోగా సెలెక్ట్ అయినట్లు పేర్కొన్నారు. ఆరు నెలలు న్యూఢిల్లీలో శిక్షణ పొంది స్వగ్రామానికి చేరుకున్నట్లు తెలిపారు. శిక్షణలో పట్టు సాధించిన భాషకు తల్లిదండ్రుల సమక్షంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టేందుకు ఆర్మీలో సెలెక్ట్ అయినట్లుగా ఉన్నతాధికారుల నుండి సర్టిఫికెట్ పొందానని పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జనవరి 1 2026వ సంవత్సరంలో ఆర్మీ ఉద్యోగంలో చేరుతున్నట్టు తెలిపాడు. సెలెక్ట్ అయిన అనంతరం మొదటిసారిగా తొర్రూర్ కి వచ్చిన షాదిక్ పాషాను తొర్రూర్ ఆర్టీసీ కార్గో ప్రాంగణంలో అరిపినాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల మైనార్టీ అధ్యక్షుడు పాష ఆర్మీ ఉద్యోగుడుని సన్మానించారు. ఆర్మీ లో ఉద్యోగం సంపాదించినందుకు బంధువులు, మిత్రులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# యేసుక్రీస్తు శాంతి స్వరూపుడు











- పాపవిముక్తిని చేయుటకే లోకంలో క్రీస్తు జన్మించెను
- ప్రపంచానికి ప్రేమ, శాంతిని పంచాడు
- టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు
- రెవరెండ్ జి.టి. కవిరాజ్, టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** యేసుక్రీస్తు శాంతి స్వరూపుడని, మానవులను పాపవిముక్తి చేయుటకే ఈలోకంలో క్రీస్తు జన్మించెనని రెవరెండ్ జి.టి. కవిరాజ్, టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు లు అన్నారు. ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... యేసుక్రీస్తు యావత్ సమస్త మానవాళికి శాంతి, సమాధానం, ప్రేమ సందేశాన్ని పంచారని, అందుకే యేసుక్రీస్తు ప్రపంచ మానవాళికి ఆదర్శమన్నారు. శత్రువులను కూడా క్షమించాలన్నారు. శాంతి, సమాధానం కోసం తన ప్రాణాన్ని సైతం అర్పించారని, క్రైస్తవ సోదరులు యేసుక్రీస్తుని శాంతిదూతగా కొనియాడతారని అన్నారు. ఆయన సూక్తులు, బోధనలు చిరస్మరణీయమని, వాటిని అనుస రించి ప్రతి ఒక్కరూ పాపాలు విడిచి శాంతిమయంగా, సత్ ప్రవర్తన కలిగి జీవించాలని ఆకాంక్షించారు. ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వేదికపై హర్షధ్వనాల మధ్య సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ సంఘం కార్యదర్శి జడ్.ఎస్ జయపాల్, అసోసియేటెడ్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జిల్లా కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్, బూసా చంద్రశేఖర్, తాళ్లూరి శ్రీకాంత్, ఖమ్మం నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకరాచారి, నగర కోశాధికారి కొప్పుల దిలీప్, సత్తుపల్లి యూనిట్ అధ్యక్షులు చింతకాయల క ృష?, మధిర యూనిట్ అధ్యక్షులు జి. శ్రీనివాసరావు, మాజీ నగర కోశాధికారి రమణయాదవ్, హాస్టల్ సంక్షేమాధికారుల సంఘం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజకుమార్, మహిళా విభాగం ఉపాధ్య క్షురాలు కె లలిత కుమారి, రాధికారెడ్డి, విజయ, సుబ్బమ్మ, కత్తుల రవి, ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు, బిట్రా ప్రవీణ్ కుమార్, మోహన్, మున్సిపల్ ఉద్యోగుల సంఘం నాయకులు బుర్రి వెంకటేశ్వర్లు, జి. శ్రీనివాసరావు, రాజు, చంద్రశేఖర్, ఉద్యోగులు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకాన్ని రద్దుచేసే కుట్ర

- పేరు మార్పుతో పథకానికి ఎసరు..?





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి పేరు మార్చడం వెనక ఈ పథకాన్ని రద్దు చేసే కుట్ర దాగి ఉందని వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కర?కుమార్ లు ఆరోపించారు. గతంలో మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఇప్పుడు వీక్షిత్ భారత్ రోజఘర్ అజీవికా గ్రామీణ్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి బిజెపి సరికొత్త కుట్రకు తెర లేపిందని వారు ఆరోపించారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అనేక దశాబ్దాల పాటు పోరాడి గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని సాధించుకోవడం జరిగిందని, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం అమలుకు నానా కొర్రీలు పెడుతూ వచ్చిందని, పని దినాలను తగ్గించడంతో పాటు రకరకాల యాప్లతో గ్రామీణ ప్రాంత పేదలను ఇబ్బందులు పెట్టిందని వారు తెలిపారు. ఇప్పుడు ఏకంగా పథకాన్ని రద్దు చేసే ఆలోచనతోనే పేరు మార్పు చేశారన్నారు. మారిన పరిస్థితుల్లో పని దినాలను పెంచడంతో పాటు దినసరి వేతనాన్ని గణనీయంగా పెంచాల్సిన సమయంలో గతేడాది కేవలం 50 నుంచి 60 రోజులు మాత్రమే సగటు పని దినాలు నమోదయ్యాయని రోజు వారి వేతనం కూడా గణనీయంగా తగ్గిందని తాటి, కర?కుమార్ తెలిపారు. ఈ చట్టంలో కేంద్ర ప్రభుత్వం తన వాటాను తగ్గించి రాష్ట్రాలపై రుద్దడం ద్వారా ఈ పథకానికి తిలోదకాలు ఇచ్చే ప్రయత్నంలో ఉందన్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోతున్న వేళ పని దినాలను పెంచి గ్రామీణ ప్రాంత ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రస్తుతం వీక్షిత్ భారత్ రోజ్ ఘర్ అజీవిక గ్రామీణ్ పథకం పేరును రద్దు చేసి పాత పేరును కొనసాగించడంతో పాటు పని దినాలను పెంచాలని దినసరి కూలీ రూ. 600 గిట్టుబాటు అయ్యేవిధంగా చూడాలని లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కర?కుమార్ లు హెచ్చరించారు.

## పిపిపి విధానంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల

# ప్రైవేటీకరణ విరమించుకోవాలి:సిపిఐ





### జివో నెం: 590, 107, 108లు రద్దు చేయాలి.పి.రామచంద్రయ్య

**పత్తికొండ డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :-** పి.పి.పి విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలని,జీవో నెంబర్ 590,107,108 లను రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం కర్నూలు జిల్లా పత్తికొండ లో భారత కమ్యూనిస్టు పార్టీ పత్తికొండ నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో స్థానిక చదువుల రామయ్య భవనం నుండి నాలుగు స్తంభాల వరకు ప్రదర్శన,నిరసన ధర్నా నిర్వహించారు.ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ ఆపాలని,కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకించాలని,వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆగేంత వరకు పోరాడుతామని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు ఎం నబి రసూల్ డి రాజా సాహెబ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత వైసిపి ప్రభుత్వం 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాన్ని ప్రారంభిస్తే నేడు కూటమి ప్రభుత్వం అందులో పది ప్రభుత్వ వైద్య కళాశాలలో పిపిపి పద్ధతిలో ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఈ ప్రైవేటీకరణను సమర్థిస్తూ చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తే వైద్య కళాశాలలు తక్షణం నిర్మాణం జరుగుతాయని,మెడికల్ సీట్లు అందరికీ అందుబాటులోకి వస్తాయని,రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు.యువతరం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ గత ప్రభుత్వం చేసిన తప్పుడు జీవోలను రద్దు చేస్తామని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ప్రజలందరికీ సంక్షేమాన్ని మరింతగా అమలు చేస్తామని హామీలు ఇచ్చి 18 నెలలు గడుస్తున్నా ఆ హామీల అమలకు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు నిన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల అని పెద్ద బోర్డు పెట్టి ప్రైవేటీకరించిన వారి పేరు చిన్నగా పెడతామని,ప్రైవేట్ వారు పెట్టుబడులు పెట్టినప్పటికీ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ అంతా ప్రభుత్వ రంగంలో ఉంటుందని చెప్పడం తాడిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డి కోసమని చెప్పినట్లుగా హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలోకి తీసుకువచ్చిన వెంటనే అవన్నీ కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయి పేదవర్గాలకు వైద్య విద్య దూరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిధులు కొరత వలన మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేస్తున్నామని చెబుతున్నదంతా అబద్ధమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల పదహారువేల కోట్ల రూపాయలు అప్పు చేసిందని ఆ సొమ్ము ఎందుకు ఖర్చు పెట్టారో ప్రజలకు తెలియజేయాలని ప్రశ్నించారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విరమించు కోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆ హామీలను అమలు చేయలేదని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన 17 మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరిస్తూ పిపిపి విధానాన్ని తీసుకురావడం వలన ఆంధ్ర రాష్ట్రంలోని అల్పాదాయ వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటుపరం చేయడం వలన దీనికి అనుసంధానంగా ఏర్పడే బోధన ఆసుపత్రులలో ప్రజలకు అందించే ఉచిత వైద్య సేవలు కూడా దక్కవని తెలిపారు.కూటమి ప్రభుత్వం కేవలం రూ.3500 కోట్లను మెడికల్ కళాశాలలకు కేటాయించలేక ప్రైవేటు వారికి దారాదత్తం చేయడం దారుణమని విమర్శించారు.తక్షణమే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రైవేటీకరణ విధానాలను అమలను వెనక్కి తీసుకోకపోతే ప్రజలందరినీ సమీకరించి ఉద్యమాన్ని మేడంతో ఉధృతం చేస్తామని తెలిపారు.రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రైవేటు వారికి దారాదత్తం చేయాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు.పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేలా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రైవేటీకరణను నిలుపు చేయడానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి అధ్యక్షా జరిగినది కార్యక్రమం పాల్గొన్నవారు సిపిఐ ప్రజాసంఘాల నాయకులు సురేంద్ర కుమార్ కారన్న గురుదాస్ రామాంజనేయులు కృష్ణ గిడ్డయ్య గౌడు రంగన్న జోలాపురం కాశి నెట్టికంటయ్య నాగరాజు అన్వేష్ పెద్దయ్య శివ,ఎం.కే సుంకన్న పాల్గొన్నారు.

# మున్నేరుపై చెప్టా రోడ్డును తొందరగా పూర్తి చేయాలి

- సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన తప్పదు
- సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాలువొడ్డు మున్నేరుపై చెప్ట రోడ్డును తొందరగా పూర్తి చేసి నగర ప్రజలకు, గ్రామీణ ఖమ్మం ప్రాంత వాసులకు వెంటనే అందుబాటులో తీసుకునిరావాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆర్ అండ్ బి అధికారులకు సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందరరేగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరానికి అత్యంత ప్రధానమైన రహదారిగా కాలువొడ్డు మున్నేరు పాత బ్రిడ్జి వుంది, ఇప్పుడు నూతన బ్రిడ్జి తీగల వంతెన పేరుతో సంవత్సరాల తరబడి నిర్మాణాన్ని చేపట్టడం ట్రాఫిక్ కష్టాలు బాగా పెరిగాయని, పాత బ్రిడ్జి పై రాకపోకలను బంద్ చేయడం జరగటంతో ద్విచక్ర వాహనదారులు, ఫోర్ వీలర్ వాహనదారులు, ఆటో డ్రైవర్లు చాలా ఇబ్బందులకు గురౌతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఖమ్మం రావాలంటే కరుణగిరి బ్రిడ్జి నుంచి చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని, కాలవోడ్డు మున్నేరుపై చెప్టా రోడ్డును తొందరగా పూర్తిచేస్తే వాహనదారులకు ఇబ్బంది ఉండదని తెలిపారు. చెప్టా రోడ్డును తొందరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా అందుబాటులోకి తేవాలని వారు కోరారు. మున్నేరు వరద కూడా తగ్గటంతో చప్టా రోడ్ ను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ పనులపై రోడ్ రహదారిమల ఆర్ అండ్ బి అధికారులు, కార్పొరేషన్ కమీషనర్, మేయర్ ద ృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, నాయకులు ఎస్.కె నాగులు మీరా, షేక్ హిమామ్, మెహిరెన్నసా బేగం పాల్గొన్నారు

# సంప్రదాయ చేతివృత్తుల క్లస్టర్లతో భారీగా ఉపాధి: ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు/ఢిల్లీ, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గత ఐదేళ్లలో సంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి నిధి పథకం (SFURTI) కింద దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన క్లస్టర్లతో చేనేత, ఇతర చేతివ ృత్తుల కళాకారులకు భారీగా లబ్ది చేకూరిందని కేంద్ర సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే చెప్పారు. చేతివ ృత్తులకు సంబంధించిన చిన్న తరహా పరిశ్రమలు, చేనేత క్లస్టర్ల ఏర్పాటుపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు గురువారం లోక్ సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. సంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి నిధి పథకం కింద 2022 వరకూ దేశవ్యాప్తంగా 380 క్లస్టర్లకు అనుమతులు ఇవ్వగా ఇందులో 261 క్లస్టర్లు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని, మరో 119 క్లస్టర్ల ఏర్పాటు పనులు



తుది దశలో ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ క్లస్టర్ల ద్వారా మొత్తం 3,35,318 మంది చేనేత, ఇతర చేతివ ృత్తుల కళాకారులకు లబ్ది చేకూరిందన్నారు. వీరిలో 2,18,482 మంది పురుషులు 1,16,836 మహిళలు ఉన్నారన్నారు .ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించి వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇస్తూ.. బాపట్ల, తూర్పు గోదావరి, గుంటూరు, విశాఖపట్నం, విజయనగరం, కడప జిల్లాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ 6 జిల్లాల్లో మొత్తం 10 సాంప్రదాయ చేతివ ృత్తుల, చేనేత క్లస్టర్లు ఉన్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. వీటి ద్వారా 8,492 మంది వ ృత్తి పనివారలకు లబ్ది చేకూరగా వీరిలో 2,950 మంది మహిళలు ఉన్నారన్నారు. ఈ క్లస్టర్ల ద్వారా రాష్ట్రంలో 7,175 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని మంత్రి శోభా కరంద్లజే వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ఈ తరహా క్లస్టర్ల ఏర్పాటు ద్వారా మొత్తంగా 1,45,718 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని కేంద్ర మంత్రి వివరించారు. ఏలూరు జిల్లాకు సంబంధించి క్లస్టర్ ఏర్పాటు ప్రతిపాదన ఏదీ గత ఐదేళ్లలో కేంద్రం వద్దకు రాలేదని మంత్రి కరంద్లజే స్పష్టం చేశారు.

# ట్రాన్స్ జెండర్‌లకు ఒక్కొక్కరికి లక్ష

### పదిమందికి 10 లక్షలు


### కార్పొరేషన్ కమిషనర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ట్రాన్స్ జెండర్లు





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కమిషనర్ ఆదేశాల మేరకు మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక బ ృందాలుగా (ఎస్.హెచ్.జి) ఏర్పడిన ట్రాన్స్ జెండర్ లకు ఒక్కొక్కరికి లక్ష చొప్పున పదిమందికి 10 లక్షలు ఇండియన్ బ్యాంక్ ద్వారా లోన్ గురువారం ఇవ్వడం జరిగింది. దీని ద్వారా వారికి టిఫిన్ సెంటర్, హోటల్, టీ స్టాల్, మ్యాచింగ్ దుకాణం లాంటివి ఏర్పరుచుకుని సమాజంలో వారు గౌరవప్రదంగా జీవించేందుకు సహాయపడ్డరని, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ని కలిసి క ృతజ్ఞతలు తెలియజేశారు.

# రవితేజ మూవీకి చిరు వాయిస్ ఓవర్



మాస్ మహారాజా రవితేజ హీరోగా ఇటీవల చాలా చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో ఏ చిత్రం కూడా పెద్దగా ప్రేక్షకులని అలరించలేకపోయింది. ఇప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు కిశోర్ తిరుమల దర్శకత్వంలో చేస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇప్పటికే ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తుండగా, ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో రవితేజ పాత్రను ప్రత్యేకంగా పరిచయం చేస్తూ మెగాస్టార్ చిరంజీవి తన స్వరంతో వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. సినిమాలో కీలకమైన సందర్భాల్లో రవితేజ పాత్ర గురించి వచ్చే వాయిస్ ఓవర్‌ను చిరంజీవి చెప్పనున్నారని, ఇది కథకు మరింత వెయిట్ పెంచడమే కాకుండా సినిమాపై బలమైన ముద్ర వేయబోతుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి వాయిస్ ఓవర్ ఉండటం వల్లే సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరుకున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్, శాటిలైట్ హక్కుల డీల్స్ కూడా భారీ ధరకు పూర్తయ్యాయి. ప్రముఖ జీ గ్రూప్ ఈ సినిమా హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. థియేట్రికల్ రిలీజ్ తర్వాత జీ5 ఓటీటీ ఎ÷–లాట్‌ఫామ్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్‌కు రానుండగా, శాటిలైట్ ప్రసారాన్ని జీ తెలుగు మరియు జీ సినిమా ఛానల్స్ నిర్వహించనున్నాయి. జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే భీమ్స్ మ్యూజిక్‌పై ఉన్న క్రేజ్‌కు తోడు రవితేజ ఎనర్జీ, కిశోర్ తిరుమల కథనం కలిసి ఈ సినిమాను హిట్ ట్రాక్‌లో నిలబెడతాయనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునే అంశాలతో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సిద్ధమవుతోందని, రిలీజ్ దగ్గరపడే కొద్దీ ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# హద్దుమీరిన అభిమానం

## నిధి అగర్వాల్‌కు చేదు అనుభవం

కొన్నిసార్లు అభిమానం హద్దులు దాటితే అది అభిమానంగా కాకుండా వేధింపుగా మారుతుంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొంతమంది అభిమానుల ప్రవర్తనపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు ఇలాంటి షాకింగ్ అనుభవమే ఎదురైంది. ఆమెను చుట్టుముట్టిన అభిమానులు తోసేసుకుంటూ హీరోయిన్‌పైకి ఎగబడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ 'రాజాసాబ్'లో ముగ్గురు హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఈ చిత్రంలోని 'సహన సహన' పాటను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లూలూ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నిధి అగర్వాల్‌తో పాటు మరో హీరోయిన్ రిధి కుమార్ కూడా హాజరయ్యారు. సాంగ్ లాంచ్ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈవెంట్ జరుగుతున్నంతసేపూ స్టేజ్ ముందు గుమిగూడిన అభిమానులు తోసుకుంటూనే కనిపించారు. అయితే ఈవెంట్ ముగిసిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధి అగర్వాల్ బయటకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా అభిమానులు ఆమెపైకి ఎగబడారు. తోసుకుంటూ ముందుకు రావడం, చేతులు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించడంతో చివరికి నిధి అగర్వాల్ కారులోకి ఎక్కగలిగింది. కారులో కూర్చోగానే ఆమె 'ఓ మై గాడ్' అంటూ షాక్‌కు గురైన దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది. జనవరి 9న థియేటర్లలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.



# ఏఐ మార్ఫింగ్ ఫొటోలపై మండిపడ్డ నటి నివేదా థామస్

ప్రముఖ నటి నివేదా థామస్ తన ఫొటోలను కొందరు ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీతో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో అసభ్యకరంగా ప్రచారం చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చట్టవిరుద్ధమని, తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని పేర్కొంటూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. ఇటీవల నివేదా థామస్ క్రీమ్ కలర్ చీరలో ఉన్న ఒక అందమైన ఫొటోను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఫొటో వైరల్ అవ్వగా, కొందరు ఆకతాయిలు దానిని ఏఐ సాయంతో అసభ్యకరంగా మార్చి ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ చేయడం ప్రారంభించారు. ఈ విషయం ఆమె దృష్టికి రావడంతో తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా నివేదా తన ప్రకటనలో, "నా అనుమతి లేకుండా నా ఫొటోను ఏఐ సాయంతో మార్చి సర్క్యులేట్ చేస్తున్న విషయం నా దృష్టికి వచ్చింది. ఇది చాలా బాధాకరం. ఆమోదయోగ్యం కాదు, చట్టవిరుద్ధం కూడా. ఇది నా వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే" అని పేర్కొన్నారు.
"ఈ విషయాన్ని నేను తీవ్రంగా పరిగణిస్తున్నాను. అజ్ఞాత ఖాతాల ద్వారా ఇలాంటివి చేస్తున్న వారు వెంటనే ఆ కంటెంట్‌ను తొలగించాలి. లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవు. ఇటువంటి వాటిని ఎవరూ షేర్ చేయవద్దు, ప్రోత్సహించవద్దు" అని ఆమె విజ్ఞప్తి చేశారు. 'జెంటిల్మన్', 'నిన్ను కోరి', 'జై లవకుశ', 'వకీల్ సాబ్' వంటి విజయవంతమైన చిత్రాలతో నివేదా థామస్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలు.

# అల్లు అర్జున్ సిస్టర్‌గా మృణాల్ ?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే భారీ చిత్రంపై బన్నీ ఫ్యాన్స్‌తో పాటు సినీ ఇండస్ట్రీలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే అధికారిక అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ టాక్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు సిస్టర్ రోల్‌లో నటించబోతున్నారట. ఈ పాత్ర కథలో చాలా కీలకమైనదిగా, బలమైన ఎమోషనల్ టోన్‌తో సాగుతుందని టాక్.
అన్న–చె÷–లెల మధ్య బంధం, భావోద్వేగాలను అట్లీ తన మార్క్ స్టైల్‌లో చూపించబోతున్నాడని, ఈ పాత్ర ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఇది అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. నిజంగా మృణాల్ సిస్టర్ రోల్‌లో కనిపిస్తారా? లేక మరో షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో వస్తారా? అన్నది వేచి చూడాల్సిందే. ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో హైలైట్ ఏమిటంటే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకోణె ఇందులో మెయిన్ హీరోయిన్‌గా నటించనుండగా, జాన్వీ కపూర్ మరో కీలక హీరోయిన్ పాత్రలో కనిపించనుంది. ఒకే సినిమాలో ఇంతమంది స్టార్ హీరోయిన్లు ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై మరింత క్రేజ్ పెరుగుతోంది. కథ విషయానికి వస్తే.. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఓ డాన్ చుట్టూ తిరిగే పవర్‌ఫుల్ కథను అట్లీ సిద్ధం చేశాడట. యాక్షన్, ఎమోషన్, డ్రామా అన్నీ సమపాళ్లలో ఉండేలా స్క్రిప్ట్‌ను రూపొందించినట్టు సమాచారం. అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఒక కొత్త షేడ్స్ ఉన్న పాత్రలో చూపించేందుకు అట్లీ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వ్యాల్యూస్ విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా, హాలీవుడ్ రేంజ్‌లో సినిమాను తెరకెక్కించేందుకు ఎ÷–లాన్ చేస్తున్నారట. అంతేకాదు, ఈ సినిమాలో కొన్ని ప్రత్యేక గెస్ట్ రోల్స్ కూడా ఉండబోతున్నాయని టాక్. వాటి కోసం అట్లీ పలువురు స్టార్ నటులను సంప్రదించనున్నారని సమాచారం. ఆ గెస్ట్ రోల్స్‌లో ఎవరు కనిపిస్తారన్నది మరో ఆసక్తికర అంశంగా మారింది.



# నాకు మరో ట్యాగ్ వద్దు... అమ్మానాన్న ఇచ్చిన ట్యాగ్ చాలు: అడివి శేష్



హీరోలు తమ పేరు ముందు బిరుదులు, ట్యాగ్‌లు పెట్టుకోవడం సాధారణం. కానీ, యువ కథానాయకుడు అడివి శేష్ మాత్రం అందుకు భిన్నం. తన పేరుకు ముందు ఎలాంటి ట్యాగ్ పెట్టుకోకపోవడానికి గల కారణాన్ని ఆయన తాజాగా వెల్లడించారు. "మా అమ్మానాన్న నాకు చిన్నప్పుడే 'అడివి శేష్' అనే ట్యాగ్ ఇచ్చారు. అందుకే మరో ట్యాగ్ వద్దు అనుకున్నా. ఏదో ఒక ట్యాగ్ పెట్టుకుని, పీఆర్ వాళ్లతో లోగోలు చేయించుకోవడం నాకు నచ్చదు. తరతరాలు గుర్తుండిపోయే సినిమాలు తీసి ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించడమే నాకు ఇష్టం" అని ఆయన స్పష్టం చేశారు. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ యాక్షన్ చిత్రం 'డెకాయిట్'. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టీజర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా శేష్ మాట్లాడుతూ, 'డెకాయిట్' చిత్రానికి మృణాల్ ఠాకూర్ ప్రత్యేక ఆకర్షణ అని తెలిపారు. సినిమాల మధ్య గ్యాప్ ఎందుకు వస్తుందన్న ప్రశ్నకు.. "ఒక చిన్న టీజర్ కోసమే గంటల తరబడి కష్టపడ్డాం. నాణ్యమైన సినిమాను ప్రేక్షకులకు అందించాలనేదే నా ఉద్దేశం. అందుకే ఆలస్యమైనా ఫర్వాలేదు" అని వివరించారు. 'డెకాయిట్' చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ఉగాదికి విడుదల కానుందని తెలిపారు. అలాగే, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'గూఢచారి 2' కూడా వచ్చే ఏడాదే మరో పండగకు వస్తుందని ప్రకటించారు. పెద్ద సినిమాల మధ్య విడుదల చేయడంపై నిర్మాత సుప్రియ మాట్లాడుతూ.. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తారని, సినిమా విజయంపై నమ్మకం ఉందని అన్నారు. గతంలో అగ్ర హీరోల సినిమాల మధ్యే 'మేజర్' విడుదలై ఘన విజయం సాధించిందని అడివి శేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# రెండు ఓటిటిల్లోకి సంతాన ప్రాప్తిరస్తు




ప్రేమ, కెరీర్, రిలేషన్‌షిప్స్ మాత్రమే కాదు, ఈతరం చెప్పలేనంత సున్నితమైన సమస్యలతో కూడా సంఘర్షణ పడుతోంది. అందులో ఒకటి సంతాన లేమి. బయటికి మాట్లాడాలంటే సంకోచం, లోపల వేల సందేహాలు, వందల ఒత్తిడులు. అలాంటి సున్నితమైన విషయాన్ని కథగా మలచుకున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన ఈ సినిమాకు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఇప్పడి ఇదే చిత్రం తాజాగా రెండు ఓటీటీల్లో విడుదల కానుంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో', 'జియో హాట్‌స్టార్'లో ఈ నెల 19 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చైతన్య (విక్రాంత్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఓ ఎగ్జామ్ సెంటర్ లో కల్యాణి (చాందిని చౌదరి) ను చూసి ప్రేమలో పడతాడు. ఇద్దరూ దగ్గరౌతారు. కల్యాణి తండ్రి ఈశ్వరరావు (మురళీధర్ గౌడ్) వీరి ప్రేమని వ్యతిరేకించడంతో ఇద్దరూ పారిపోయి పెళ్లి చేసుకుంటారు. త్వరగా బిడ్డని కనేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తాడు చైతు. కాకపోతే పిల్లల విషయంలో తన ప్రయత్నాలు ఫలించవు. దీంతో ఓ సంతాన సాఫల్య కేంద్రాన్ని ఆశ్రయిస్తాడు. వైద్య పరీక్షలు చేయించుకోగా చైతన్యకి ఓ సమస్య ఉన్నట్లు బయట పడుతుంది. తర్వాత ఏం జరిగింది? తన సమస్య కారణంగా చైతన్య ఎలాంటి పరిస్థితులు ఎదురుకున్నాడు? చివరకు చైతన్య, కల్యాణికి పిల్లలు పుట్టారా లేదా ?అనేది మిగతా కథ.